# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

మంగళవారం
23
జూన్ 2026

సంపుటి : 1
సంచిక : 183
పేజీలు : 08
ధర : ₹ 6.00


### నాలుగేళ్ల విరామం తర్వాత

## Serena Williams

## వింబుల్డన్ 2026లో రీ ఎంట్రీ

- సింగిల్స్, డబుల్స్‌లో ఆడనున్న టెన్నిస్ దిగ్గజం
- సింగిల్స్‌కు ప్రత్యేక వైల్డ్‌కార్డ్
- వెన్నెస్‌తో కలిసి డబుల్స్ ఆడేందుకు వైల్డ్‌కార్డ్
- ఖాతాలో 23 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్, వింబుల్డన్‌లో 7 టైటిల్స్,



టెన్నిస్ దిగ్గజం Serena Williams నాలుగేళ్ల విరామం తర్వాత వింబుల్డన్ 2026లో సింగిల్స్, మరియు డబుల్స్ విభాగాల్లో తిరిగి ఆడనుంది. 44 ఏళ్ల సెరీనాకు Wimbledon Championships నిర్వాహకులు సింగిల్స్‌లో ప్రత్యేక వైల్డ్‌కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే తన సోదరి Venus Williamsతో కలిసి డబుల్స్ ఆడేందుకు కూడా వైల్డ్‌కార్డ్ లభించింది. దీంతో విలియమ్స్ సోదరిమణులు మళ్లీ వింబుల్డన్ కోర్టులో సందడి చేయనున్నారు.

సెరీనా చివరిసారిగా 2022లో సింగిల్స్ మ్యాచ్ ఆడింది. ఆమె ఖాతాలో 23 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు ఉండగా, వింబుల్డన్‌లో ఏకంగా 7 సింగిల్స్ టైటిళ్లు గెలుచుకుంది.

## కెప్టెన్‌గా విఫలమయ్యా.. చివరి అవకాశాన్ని చేజార్చుకున్నా..





మహిళల పొట్టి ప్రపంచకప్ చరిత్రలో ఒక్కసారి కూడా సెమీస్ గడప తొక్కని శ్రీలంక మరోసారి లీగ్ దశలోనే ఇంటికెళ్లనుంది. తమ జట్టు ఘోర వైఫల్యంపై కెప్టెన్ చమరి ఆటపట్టు విచారం వ్యక్తం చేసింది. గ్రూప్ 2లో లంక ఐదో స్థానంలో నిలవడంపై స్పందించిన ఆటపట్టు కెప్టెన్‌గా తాను విఫలమయ్యానని పేర్కొంది. వెస్టిండీస్ చేతిలో ఓటమి అనంతరం మాట్లాడిన ఆమె.. లంక సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారడం తనకెంతో బాధగా ఉందని చెప్పింది.

ఇంగ్లండ్ వేదికగా ఆద్యంతం రంజుగా సాగుతున్న మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో శ్రీలంక వెనుకబడింది. ఆడిన మూడు మ్యాచుల్లో ఒకే ఒక్క విజయంతో గ్రూప్ 2లో ఐదో స్థానంలో నిలిచిన లంక.. టోర్నీ నుంచి నిష్క్రమించే పరిస్థితి తెచ్చుకుంది. దాంతో.. తమ జట్టును ముందుకు తీసుకెళ్లలేకపోయానని చమరి ఆటపట్టు తెగ బాధ పడుతోంది. "పొట్టి ప్రపంచకప్‌లో గ్రూప్ దశ దాటకపోవడం మాటలకందని విషాదం. నేను దేశం తరఫున 18 ఏళ్లుగా ఆడుతున్నా. ఇది నాకు పదో టీ20 ప్రపంచకప్ అయినా సరే నేను మా జట్టును సెమీ ఫైనల్ చేరే అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయా.

### 92 ఏళ్ల నిరీక్షణ.. ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్‌కు తొలి విక్టరీ



న్యూయార్క్: ఫిఫా వరల్డ్‌కప్‌లో ఈజిప్ట్ విక్టరీ కొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 3-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. ఓ దశలో వెనుకబడిన ఈజిప్ట్ ఆ తర్వాత పుంజుకుని వరల్డ్‌కప్ హిస్టరీలో చరిత్ర సృష్టించింది.

వరల్డ్‌కప్‌లో అరంగేట్రం చేసిన దాదాపు 92 ఏళ్ల తర్వాత ఆ దేశం తొలిసారి మ్యాచ్ నెగ్గింది. ఈజిప్ట్‌లోని మెహమ్మద్ సలాహ్ కీలక ప్లేయర్‌గా నిలిచాడు. ఓ గోల్ చేయడంతో పాటు మరో గోల్‌కు అసిస్ట్ చేశాడు. వరల్డ్‌కప్ చరిత్రలో తొలిసారి ఈజిప్ట్ ఓ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

గ్రూప్ జీ నుంచి పోటీపడుతున్న ఈజిప్ట్.. టోర్నీ చరిత్రలో తొలిసారి రెండో దశకు క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయి.

### టెస్ట్ క్రికెట్‌లో రీ ఎంట్రీపై క్లారిటీ ఇచ్చిన విరాట్ కోహ్లీ



భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో రీ ఎంట్రీపై కీలక వ్యాఖ్యలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటాడన్న ఊహాగానాలకు తెరదించాడు. ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కోహ్లీని టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వచ్చే ఆలోచన ఏమైనా ఉందా అని అడిగిన ప్రశ్నకు 37 ఏళ్ల కోహ్లీ స్పందిస్తూ తాను ఆ ఫార్మాట్‌కు పూర్తిగా స్వస్తి పలికానని, ఇక తిరిగి రానని స్పష్టం చేశాడు.
అదంతా గతం అని కుండబద్దలు కొట్టారు.

గతేడాది మేలో టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కింగ్ కోహ్లీ తన 14 ఏళ్ల టెస్ట్ క్రికెట్ కెరీర్‌లో 123 మ్యాచ్ ఆడి 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి.

### చిరంజీవి మెగా 158 నయా షెడ్యూల్ షురూ.. ఇంతకీ ఎక్కడో తెలుసా.



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి డైరెక్టర్ బాబీ (కేఎస్ రవీంద్ర) తో చేస్తున్న మెగా 158 (Mega 158). వాల్తేరు వీరయ్య తర్వాత ఈ ఇద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. పోస్టటీటీ "ది స్పిరిట్ ఆఫ్ మెగా 158" పేరుతో రిలీజ్ చేసిన వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇటీవలే మెగా 158 పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తయ్యేగా. సెట్స్‌లో చిరు అండ్ టీం దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి.



## బాలయ్య - కోరటాల కాంబోకు ముహూర్తం ఫిక్స్!

నటసింహం బాలకృష్ణ- స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో "NBK112" వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా రూపొందనున్నది. దీనికి సంబంధించింది లేటెస్ట్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. జూన్ 25న ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో లాంచనంగా ప్రారంభం కానుందని మేకర్స్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు.